




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
మంగళవారం | 01 | ఆగష్టు | 2023 | పేజీలు : 7


## మున్నేరు వరద బాధకు
# శాశ్వత పరిష్కారం

**ఆర్‌సిసి కాంక్రీట్‌వాల్ నిర్మాణానికి ప్రభుత్వ నిర్ణయం**
**ఫలించిన మంత్రి పువ్వాడ కృషి**
**ముంపు ప్రాంత వాసుల హర్షం**



**ఖమ్మం, జూలై 31 (మనం బ్యూరో) :** ఖమ్మం నగరంలోని మున్నేరు వరదల వల్ల లోతట్టు ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులకు ప్రభుత్వం ఇక చెక్ పెట్టనుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంత్రి పువ్వాడ కృషితో మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సిసి కాంక్రీట్‌వాల్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో సిఎం కేసీఆర్ నిర్ణయించారు. మున్నేరు వరద ముప్పు నుంచి శాశ్వత పరిష్కారానికి కృషి చేసిన మంత్రి పువ్వాడకు ముంపు ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గతంలో రూ.147కోట్లతో మున్నేరుకు ఇరువైపులా ఆర్సీసీ కాంక్రీట్ వాల్ నిర్మించడానికి మంత్రి పువ్వాడ కృషి మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది వచ్చిన వరదలతో ముంపు ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు పడ్డారు. వారికిచ్చిన హామీ మేరకు మంత్రి పువ్వాడ సిఎం కేసిఆర్‌తో మాట్లాడి ఆర్‌సి వాల్ నిర్మాణానికి అంగీకరింపచేశారు. మున్నేరుకు నాయుడుపేట వైపు 6 కిలోమీటర్లు, ఖమ్మం వైపు 5 కిలో మీటర్ల మేర ఆర్సీసీ కాంక్రీట్ వాల్ నిర్మించనున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రూ.140కోట్లతో తీగల వంతెన నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ పనులకు త్వరలోనే టెండర్లు పూర్తికానున్నాయి.

# హలంతో దున్నుతూ ఆగిన గుండె

-- పంట చేనులో గుండెపోటుతో రైతు మృతి
-- నాడు సిలిండర్ పేలుడు ఘటనలో కాలు కోల్పోయిన కుమారుడు
-- నేడు గుండెపోటుతో తండ్రి మృతి
-- శోకసంద్రంలో కుటుంబం





**కారేపల్లి రూరల్, జూలై 31 (మనం న్యూస్) :** విధికి ఎంత వారైనా తలవంచాల్సిందే అనే మాట మరొక్కసారి రుజువు అయింది. వ్యవసాయమే పరమావధిగా జీవనం సాగిస్తున్న ఆ రైతు గుండె హలం దున్నుతూ పంట చేనులోనే ఆగిపోయింది. సుమారు నాలుగు నెలల క్రితం సిలెండర్ పేలుడు ఘటనలో కాలు కోల్పోయి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆ కుటుంభం ఇంటికి పెద్ద దిక్కు గుండెపోటుతో మృతి చెందడంతో తీరని శోక సంద్రంలో మునిగిపోయింది. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామానికి చెందిన ఆంగోతు బన్సీలాల్ (50) రోజు మాదిరిగానే యధావిధిగా సోమవారం వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకు వెళ్లి నాగలి తో దున్నుతుండగా ఒక్కసారిగా గుండెపోటు గురై మృతి చెందారు. బన్సీలాల్ కు భార్య హంకి, ఇద్దరు కుమారులు ఆంగోత్ రవికుమార్, నివాస్ లు ఉన్నారు. ఇటీవల చీమలపాడు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో పెద్ద కుమారుడు రవికుమార్ కు తీవ్ర గాయాల పాలై ఒక కాలు కోల్పోయాడు. ఈ సంఘటనతోనే కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురై ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా ఆ కుటుంబ యజమాని ఆకస్మికంగా మృతి చెందడం కుటుంబ సభ్యుల రోదన గ్రామస్తులను కలచివేసింది. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# గోదావరి వరద బాధితులకు బిజెపి జాతీయ నాయకుల పరామర్శ

**బూర్గంపహాడ్ , జూలై 31 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో గోదావరి వరద బాధితులని బిజెపి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగిలేటి సుధాకర్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి భద్రాచలం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరు రమేష్ రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి పరామర్శించారు. గోదావరిలో మునిగిన పంటలను నీట మునిగిన ఇండ్లను పునరావాస కేంద్రంలో ఉన్నటువంటి బాధితులను పరామర్శించారు. జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆంధ్ర, తెలంగాణ సీఎంలు కూర్చొని పోలవరం బ్యాక్ వాటర్ వలన ప్రతి సంవత్సరం బూర్గంపహాడ్ మండలం వరదల్లో ముంపుకు గురవుతున్న ఇక్కడ ప్రజలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బూర్గంపహాడ్ మండలానికి శాశ్వతంగా పరిష్కారం చూస్తారని దానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని బూర్గంపహాడ్ మండలానికి కూడా కరకట్ట నిర్మించి



గోదావరి ముంపుకు గురి అయ్యే ఇండ్లను మెరక ప్రాంతంలో ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వ్యవసాయ సీజన్ లో దాదాపుగా రైతులు వరి నాట్లు పూర్తిచేసుకుని కలుపు తీసే టైం లో పత్తి కాపు కాసే టైంలో దాదాపుగా రైతులు ఎకరానికి వరి పొలానికి 30 వేల రూపాయలు పత్తికి 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే ముందు గోదావరి వరదల్లో రైతులకు అపార నష్టం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల కనికరం లేకుండా రాష్ట్రంలో పసల భీమాని అమలు చేయకుండా గోదావరి వరదలో పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఎరువులు వారికి పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు సీతారాం నాయక్ శ్రీనివాస్ కుమార్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు చిర్ర సరస్వతి మారంపల్లి బంజర సర్పంచ్ దివ్యశ్రీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జం శ్రీనివాసరెడ్డి కేచగాని శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షుడు సాయి శ్రీను మండల ప్రధాన కార్యదర్శి కారం సాయి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ శివప్రసాద్ శ్రీరామ్ చంద్రయ్య ముత్యాల వెంకటేశ్వరరావు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జానారెడ్డిని కలిసిన పొంగులేటి



**ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ బంజారా హిల్స్ లోని వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి అవలంభిచాల్సిన విధివిధానాలు ఈ సందర్భంగా వారి మధ్య చర్చకు వచ్చినట్లు పొంగులేటి తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుల సలహాలు, సూచనలతో పార్టీ అభివృద్ధికి తనవంతు సేవలను అందిస్తానని పేర్కొన్నారు.

**నేడు కొత్తగూడెంలో పొంగులేటి పర్యటన**

ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో): తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, యడవల్లి కృష్ణ, నాగ సీతారాములు ఊకంటి గోపాలరావుతో కలిసి ఉదయం పది గంటలకు కొత్తగూడెం పాత బస్ డిపో దగ్గర నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు జరిగే మోటర్ సైకిల్ ర్యాలీలో పాల్గొంటారు. క్లబ్ లో జరిగే కార్యక్రమంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులకు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. అనంతరం విద్యానగర్ కాలనీ, సాయిబాబా గుడి సమీపంలోని పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. కావున కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై భారీ బైక్ ర్యాలీతో పాటు పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

**నేడు ఇల్లందులో పొంగులేటి పర్యటన**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇల్లందు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్యతో కలిసి మధ్యాహ్నాం మూడు గంటలకు టేకులపల్లి రోడ్ సమ్మక్క గద్దెల నుంచి సీఆర్ క్లబ్ వరకు జరిగే మోటర్ సైకిల్ ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం సీఆర్ క్లబ్ లో జరిగే కార్యక్రమంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులకు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. ఇల్లందు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై భారీ బైక్ ర్యాలీతో పాటు పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# నాణ్యత లేకుండా పనులు : పట్టించుకోని అధికారులు

## తాళ్ళపాయ రహదారిపై బ్రిడ్జి ఎత్తు పెంచాలి

## స్థానికులతో కలిసి బ్రిడ్జి పనులను పరిశీలించిన తాటి

**దమ్మపేట, జూలై 31(మనం న్యూస్) :** ములకలపల్లి మండలం తాళ్లపాయ గ్రామంలో నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనులు నాసిరకంగా ఉన్నాయని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం పాములేరు వాగు సైడ్ వాల్స్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాములేరు వరద ప్రవాహానికి రోడ్డు కోతకు గురికాకుండా నిర్మిస్తున్న సైడ్ వాల్ నాసిరకంతో మరియు ఎత్తు తక్కువగా నిర్మించడంతో గత రెండు రోజుల క్రితం వరకు కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడం జరిగింది అన్నారు, అలానే అక్కడ నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను కూడా నాసిరకంగా ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేయగా కనీసం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివాసీ గ్రామాల్లో నాణ్యత లేకుండా నిర్మిస్తున్న కనీసం అధికారులు పట్టించుకోవట్లేదు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెట్టేటి నరసింహారావు , తాళ్లపాయ సర్పంచ్ బైటి రాజేష్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొమరంపల్లి చెన్నారావు , బైటి రాము , జహీర్ గారు, శ్రీనివాస్ , స్థానికులు పాల్గొన్నారు....

# ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తులకు ఆహ్వానం

**మహబూబాబాద్, జూలై 31(మనం ప్రతినిధి):** సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన యువకులు, గ్రామీణులు, గృహిణులు, పారిశ్రామికవేత్తలు మరియు విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఇంటింటా ఇన్నోవేటర్ అనే నూతన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించబడినదని జిల్లా కలెక్టర్ అన్నారు. అందుకు సంబంధించిన ఇంటింటా ఇన్నోవేటర్ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సోమవారంనాడు సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఆసక్తి కలిగిన వారు ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు ఫోటోలు, రెండు నిమిషాల వీడియో, వారి పూర్తి వివరాలు,( ఆవిష్కరణ పేరు, వయసు, వృత్తి, మండలం,మొబైల్ నెంబర్ మరియు గ్రామం పేరు ) ఆగస్టు 5వ తేదీలోగా 9100678543 నెంబర్కు వాట్సాప్ ద్వారా పంపవలెను. ఎంపిక చేయబడిన ప్రదర్శనలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రదర్శించబడునని పేర్కొన్నారు. అట్టి ప్రాజెకట్స్ కి కావలసిన ఆర్థిక సహకారము మరియు మెంటార్ షిప్ ఖీఖిఐఇ ద్వారా ఏర్పాటు చేయబడుతుందని ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు ను 9849598281 లో సంప్రదించగలరు.





# జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

## హెల్త్ కార్డులు, నివాస స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోండి

## టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ

## జిల్లా వ్యాప్తంగా ఐజెయు పోస్టుకార్డు ఉద్యమం విజయవంతం

**ఖమ్మం, జూలై 31(మనం బ్యూరో) :** ఉద్యమకారునిగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ కార్డులు లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం లేకపోయిందన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు నివాస స్థలాలు పంపిణీ జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి స్వయంగా పోస్టుకార్డులు రాసే కార్యక్రమాన్ని ఐజేయు తీసుకున్న విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాంనారాయణ మాట్లాడుతూ పేరుకే హెల్త్ కార్డులు ఉన్నాయని అవి ఎక్కడ ఏ ఆసుపత్రిలోనూ చెల్లుబాటు కావడం లేదన్నారు. కొంత మందికి అసలు హెల్త్ కార్డులు జారీ కాలేదన్నారు. చూసుకోవడానికి తప్ప ఆపదలో ఆదుకునే పరిస్థితిలో హెల్త్ కార్డులు లేవని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనారోగ్యాల బారిన పడి పలువురు ప్రాణాలు కోల్పోయారని రాంనారాయణ తెలిపారు. తక్షణం హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టుల నివాస స్థలాల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్కు టియుడబ్ల్యూజె (ఐజెయు) కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. ఆయన కృషి ప్రశంసనీయమని రాంనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో, నియోజక వర్గ కేంద్రాలలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు పంపిణీ చేసేవిధంగా స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందరికీ నివాస స్థలాలు ఇచ్చేవిధంగా జీవోను విడుదల చేయాలని ఆయన కోరారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన లభించింది. దాదాపు అన్ని మండలాల్లోనూ ఈ కార్యక్రమం స్థానిక యూనియన్ నేతలు చేపట్టారు. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి శివానంద, రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణమురారి, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, ఎస్కె మోహినుద్దీన్, వై. జనార్ధనాచారి, తాళ్లూరి మురళి, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, నగర కోశాధికారి రాయల బసవేశ్వరరావు, యూనియన్ నాయకులు మేడి రమేష్, సత్యనారాయణ, కళ్యాణ్, ఏలూరి వేణుగోపాల్, కమటం శ్రీనివాస్, మధులత, సాగర్ రెడ్డి, మురళీధర్రెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వరరావు, గడల నర్సింహారావు, మణికుమార్, రాంబాబు, ప్రసాద్, శ్రీధర్, రాయల సతీష్, కిరణ్, మాధవరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరామర్శ –అల్లిక ఆర్థిక సాయం



**ఖమ్మం, జూలై 31(మనం న్యూస్) :** పాలేరు జవహర్ నవోదయ ఘటనలో గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థులను సోమవారం ఉదయం బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల చేత ఇటువంటి పనులు చేయించడం దారుణమ న్నారు. ఈదుర్ఘటనలో చనిపోయిన దుర్గా నాగేందర్ అనే విద్యార్థి కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎలా పూడుస్తారన్నారు. అలాగే గాయపడిన ఈశ్వర్, శ్రీ కుమార్, శివ గాయపడి బెడ్ మీద పడి ఉండటాన్ని చూస్తే ఆవేదన కలుగుతుందన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట మాజీ తెలంగాణ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ యూనియన్ మాజీ జనరల్ సెక్రటరీ జె. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూనెం లింగన్న 4వ వర్ధంతి




**తిరుమలాయపాలెం, జూలై 31 (మనం న్యూస్) :** అమరుడు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ప్రతిఘటన ఉద్యమ దళపతి అమరుడు కామ్రేడ్ లింగన్న నాలుగో వర్ధంతి సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ పూనెం లింగన్న. బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షకుల కోసం. అల్లూరి వారసత్వాన్ని. కొమరం భీమ్ అడుగుజాడల్లో. దీర్స ముండ అడుగుజాడల్లో. కాచినపల్లి అమరవీరుల తోవలో. కామ్రేడ్ అమరుడు బాటన్న ఆదర్శప్రాయం. ఆదివాసి ముద్దుబిడ్డ. యుద్ధ వీరుడు. ప్రతిఘటన పోరాట యోధుడు. మన్యం పులి శత్రు గుండెల్లో వణుకు పుట్టించే ధీరుడు. ఈ రాజ్యం పన్నుతున్న కుట్రలను పసిగట్టిన విప్లవ నాయకుడు. ఈ ప్రాంత ప్రజలకు ఈ పాలకులు అన్యాయం చేస్తున్నారని. భూములపై పోరాటాలు నిర్వహించి. సింగరేణి వ్యతిరేకంగా ఈ రాజ్యానికి వ్యతిరేకంగా పోరాట పటిమను కొనసాగిస్తున్నాడని. గ్రామాలలో ఆదివాసి . బడుగు బలహీనవర్గాలన ప్రజలను సంఘటితం చెసి. సంఘాలను ఏర్పాటు చేసి. ప్రభుత్వం మీదకు వ్యతిరేకంగా యుద్ధం చేశాడని కామ్రేడ్ లింగన్న సజీవంగా వుంటే. ఏజెన్సీలో తమ ఆటలు. సాగవని. కామ్రేడ్ అమరుడు పూనం లింగన్నను ఈ రాజ్యం పట్టుకొని చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయటం జరిగింది కామ్రేడ్ లింగన్న ఆశయాలను పునికిపుంచుకొని యువత మేధావులు కార్మికులు కర్షకులు తమ తమ స్థాయిలను బట్టి పోరాటాలలో భాగంగా ఉద్యమాలను ఉదృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ నాయకులు అచ్చ ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి ,పేరాల శ్రీకాంత్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్లేట్–గ్లాస్ పంపిణీ



**తిరువులాయపాలెం, జూలై 31 (మనం న్యూస్) :** తిరువులాయపాలేం మండలం తాళ్ళచెర్వు, తిమ్మక్కపేట, గోపాల పురం ,ఎర్రగడ్డ, కొక్కిరేణి, జగన్నాథ పురం, రమణతండా, బలరాం తండా, బీసురాజుపల్లి, ఏదుళ్ళచెర్వు గ్రామాల ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి , వారి మనవడు ప్రియాన్ష్ బాబు సందర్శించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కోసం కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్–గ్లాస్‌లను పంపిణీ చేశారు.

## 16 కుటుంబాలకు కందాళ కూతురు పరామర్శ
### – 10 వేల చొప్పున ఆర్థికసాయం



**తిరువులాయపాలెం, జూలై 31 (మనం న్యూస్) :** తిరువులాయపాలేం మండలం తాళ్ళచెర్వు గొల్లపూడి వెంకమ్మ తిమ్మక్కపేట వాలూరి నారాయణ ఎర్రగడ్డ రావేళ్ళ లక్ష్మి,చుంచు వీరయ్య,మేడ చిన్న రాములు,మాతంగి లక్ష్మి కొక్కిరేణి కర్నాటి భారతమ్మ,రవి,ఉలవ ఆదెమ్మ,బోంద వీరభద్రం,గుంతేటి నరసమ్మ,కుడితేటి వీరమ్మ రమణ తండా మేకల వీరన్న బాలాజీ నగర్ తండా భూక్యా రామ్య బీసురాజుపల్లి తండా నునవత్ భద్రు ఏదుళ్ళచెర్వు సాలె విజయ్ కుమార్ కుటుంబాలను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి, మనవడు ప్రియాన్ష్ బాబు పరామర్శించి, ఓదార్చారు. ఈ 16 కుటుంబాల సభ్యులకు 10,000/– రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు.

## నవోదయ ప్రిన్సిపాల్ పై పోలీసులు కేసు నమోదు

**కూసుమంచి ,జులై 31 ( మనం న్యూస్ ) :** మండలం లోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ చంద్రబాబు, పిఈటి వేణుగోపాల్, ఆర్ట్ టీచర్ వీరస్వామి పై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరి నిర్లక్ష్యం కారణంగానే పాఠశాల లో 12 తరగతి చదువుతున్న తమ కుమారుడు హలవత్ దుర్గా నాగేందర్ విద్యుత్ షాక్ తో మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుడి తండ్రి హలవత్ బాలాజీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి తెలిపారు.

## తీజ్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే కందాళ సతీమణి విజయమ్మ





**కూసుమంచి ,జూలై 31(మనం న్యూస్):** కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో గిరిజనుల సాంస్కృతిక పండగ తీజ్ వేడుకల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ ,కుమార్తె దీప్తి తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు .పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులతో కలిసి ఆడి పాడారు. గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన నృత్యం చేశారు.

## హాలవత్ దుర్గా నాగేందర్ కుటుంబాన్ని పరామర్శించిన పువ్వాళ



**కూసుమంచి, జూలై 31 ( మనం న్యూస్ ) :**పాలేరు నవోదయ విద్యాలయంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన ,హలవత్ దుర్గ నాగేందర్ కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్. పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్ట గురవయ్య , మంకెన వాసు ,బానోత్ వినోద ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్సా పట్టాభిరామారావు పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి రూరల్, జూలై 31 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ అమ్మవారి ఆలయ దేవస్థానం వ్యవస్థాపక, ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు పుట్టినరోజు వేడుకలను సోమవారం ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కొత్తలంక కైలాస శర్మ పర్సా పట్టాభిరామారావు గోత్రనామాలతో ప్రత్యేకమైన పూజలు చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. సేవ గుణం కలిగి మండలంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్న పర్సపట్టాభిరామారావు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం శర్మ, మోహన్ జూనియర్ అసిస్టెంట్ గణితి నారాయణ, లలిత్ సాయి, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించని ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు




**కారేపల్లి, జూలై 31 (మనం న్యూస్) :** పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఇలా స్పందించకుండా ఉన్న ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి కృష్ణ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న పంచాయతీ కార్మికుల శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయట కూలికి వెళ్తే రోజుకు 500 రూపాయలు తక్కువగా రావని, కేవలం 300 లోపే దినసరి కూలీగా నెల జీతం తీసుకుని పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలకు సమాధానం చెప్పేటప్పుడు పంచాయతీ కార్మికుల శ్రమతో వచ్చిన అవార్డులు గుర్తుకు వస్తాయి కానీ సమస్యలు పరిష్కరించేటప్పుడు మాత్రం ఇప్పటివరకు స్పందించకపోవడం తగదన్నారు. వర్షాకాలం సీజన్ ఆరంభమైన క్రమంలో గ్రామాలలో పారిశుద్ధ్య వ్యవస్థ పంచాయతీ కార్మికులు లేకపోవడంతో అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలందరూ రోగాలు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాల్సిన గురుతరమైన బాధ్యతను విస్మరించి ఇలా పట్టించుకోకుండా వదిలేయడం ప్రభుత్వ పెద్దలకు సరైనది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఒకచోట కూర్చొని చేసే నిరసన ఉద్యమంలా తారాస్థాయికి చేరుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు నరేంద్ర, కొండబోయిన నాగేశ్వరావు, మండల పంచాయతీ వర్కర్స్ హుస్సేన్, కొమరయ్య, గుగులోతు శ్రీను, యాదగిరి, అశోక్, సుక్యా , సరోజ, మంగ, ఉమా, రాధా, సుల్తానా, పద్మ పాల్గొన్నారు.

# రోజురోజుకు పేట్రేగిపోతున్న ప్రైవేట్ సిబ్బంది

## గిరిజన మహిళను దుర్భాషలాడుతూ దాడి

**మధిర,జులై31(మనం న్యూస్)**:మధిర మండలం, ఖమ్మంపాడు గ్రామానికి చెందిన గిరిజన మహిళ రైతు వ్యవసాయ ఖర్చు నిమిత్తం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం 150000 రూ లోన్ తీసుకోవడం జరిగింది. లక్ష 20 వేలు మాత్రమే చేతికి ఇవ్వడం జరిగింది. ప్రతి ఆరు నెలలకు 25000 కిస్తి చెల్లించుతుంది. ఆర్థిక పరిస్థితులు కారణాలు ఇచ్చే గత మూడు కిస్తీలు చెల్లించ లేదు. గిరిజన మహిళ ఇంటి మీదకు మహేంద్ర సిబ్బంది వెళ్లి నానా బీభత్సం సృష్టించారు. బయట తెలిసిన వ్యక్తుల దగ్గర డబ్బు అప్పుగా తీసుకొని మహీంద్రా ఫైనాన్స్ అప్పు ఒకేసారి తీర్చేస్తానని వెంటనే లోన్ క్లియర్ సర్టిఫికెట్ ఇవ్వాలని అడిగింది అడిగింది. ఈ సందర్భంగా గిరిజన మహిళ మరియు ఆమె పక్కన వెళ్ళిన మనుషులపై మీ ఇష్టం వచ్చినట్లు చేయడానికి మీ బాబు గాడి జాగీరా? మహేంద్ర ఫైనాన్స్ ఏమైనా మీ పెద్ద నాన్నధా?. అంటూ మహిళా రైతు గొంతు పట్టుకొని బయటకు గెంటివేశారు. ఆ గ్రామానికి చెందిన వ్యక్తులను దూషించారు. లోను తీర్చమని తన ఇంటి పైకి వచ్చి అవమానపరిచి, లోను పూర్తిగా చెల్లిస్తే సర్టిఫికెట్ ఇవ్వమని అడిగినందుకు నాపై దాడి చేయడం అన్యాయమని మహిళా రైతు ఆవేదన చెందింది. మహేంద్ర ఫైనాన్స్ వాళ్ల వేధింపులు



తట్టుకోలేక మా గ్రామానికే చెందిన బంధువు ఆత్మహత్య చేసుకున్నాడని కన్నీటి పర్యంతమైంది. మహేంద్ర ఫైనాన్స్లో పని చేస్తున్న ఉద్యోగులు మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం అమర్యాదగా మాట్లాడటం చాలా దుర్మార్గమైన విషయమని సమస్యను పరిశీలించిన సిపిఎం కార్యదర్శి మందా సైదులు అన్నారు. మహిళా రైతుకు అండగా సిపిఎం బృందం మహేంద్ర ఫైనాన్స్ ఆఫీస్ ముందు ఆందోళన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మద్దాల ప్రభాకర్, వడిత్య లలు, అంగడాల అమరయ్య వాడిత్య హరిబాబు మరియు ఇతరులు గిరిజన మహిళకు అండగా ఉన్నారు.

# మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని క్రైస్తవ సంఘాలు ర్యాలీ

**మధిర,జులై31(మనం న్యూస్)**:మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా సాధారణ ప్రజల పైన, బలహీన వర్గాలపై, క్రైస్తవుల సంఘాలపై అవిశ్రాంతంగా జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని మహిళలపై అత్యాచారాలు,



హత్యలు ,ఆస్తులు ధ్వంసం ,మందిరాల ధ్వంసం చేయుట ఆపివేయాలని శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరుతూ ప్రపంచ శాంతిని కోరుకునే మధిర మండల క్రైస్తవ సోదరులంతా శాంతియుత ర్యాలీలో పాల్గొని శాంతిస్థాపనకై కదలి వచ్చి ఈ ర్యాలీలో పాల్గొని ప్రార్ధనలు చేయటం జరిగినది .మొదటిగా ఈ ర్యాలీ జిలుగు మాడు దగ్గరలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర నుండి క్రైస్తవ పెద్దలు ఎం ఆనందరావు ,టి ఆనందరావు ,వి సత్యానందం ప్రార్ధనలతో ప్రారంభించాము .ప్లకార్డులు ప్లెక్సీలు పట్టుకొని మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని నినాదాలు ఇస్తూ సుందరయ్య నగర్ సర్కిల్ వద్ద నుండి ఆర్ వి కాంప్లెక్స్ మీదుగా బ్రిడ్జి పై నుండి అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి తాసిల్దారు ఆఫీస్ కి వచ్చి తాసిల్దార్కి వినతి పత్రం ఇచ్చాము .ఈ కార్యక్రమంలో మధిర మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ₹జి దయాకర్ ,ఈ ఏసురత్నం ,టి జాన్ వెస్లీ క్రైస్తవ పెద్దలు ఆనందరావు ,జోసఫ్ జయకుమార్, సత్యానందం, టీ ఆనందరావు, జాషువా, యోహాను ,అహరోను, ఎస్కేలు ,మరియు వివిధ సంఘాల సంఘ కాపరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**ఏన్కూరు, జూలై 31(మనం న్యూస్)**: తమ సమస్యలను పరిష్కరించాలంటూ గత 26 రోజులుగా రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, ఐఎఫ్టియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సంఘీభావం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 26 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వల్లనే రాష్ట్రానికి జాతీయ అవార్డులు వచ్చాయని, ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ గ్రహించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇతర రాష్ట్రాల్లో కంటే మెరుగ్గానే జీతాలు ఇస్తున్నామన్న మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మల్టీ పర్పస్ విధానం సరికాదని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ.19 వేలకు తగ్గకుండా కనీస వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం



వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ కృష్ణ, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్ మియా, మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, బాబు, గ్రామ పంచాయతీ కార్మికులు తిరపయ్య, బిక్షమయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్లో పదో తరగతి, ఇంటర్ ప్రవేశాలు

**కారేపల్లి, జూలై 31 (మనం న్యూస్)**;కారేపల్లి మండలంలో తెలంగాణ ఓపెన్‌స్కూల్ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ ప్రవేశాలు జరుగుతున్నాయని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు తెలిపారు. సోమవారం సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో



కార్యాలయంలో మండల ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, ఎం పి ఓ చెరుకుమళ్ళ శ్రీనివాసరావులతో కలిసి ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ప్రవేశాల కోసం వచ్చేనెల 10వ తేదీ వరకు గడువు ఉందని, ఈమేరకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు కోవాలన్నారు. చదువుకోవాలని ఆసక్తి ఉండి వయసుతో నిమిత్తం లేకుండా ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకోవచ్చు అన్నారు. ఎక్కువ మంది ప్రవే శాలు పొందేలా ప్రచారం చేస్తున్న క్రమంలో కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులకు, తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలకు, వివిధ కార్యాలయాలలో పనుల కోసం వచ్చిన వారికి అవగాహన కల్పించారు.

# ఇళ్లస్థలాలు ఇవ్వాలని జర్నలిస్టుల పోస్టు కార్డు ఉద్యమం

**మధిర, జూలై31 (మనం న్యూస్)**:ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి మీ ఆశయ సాధనకు తోడ్పాటు అందించిన జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మధిర జర్నలిస్టులు కోరారు. సోమవారం టి యూడబ్ల్యూజే (ఐజేయు) ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా మధిర జర్నలిస్టులు





పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లాకమిటీ గౌరవ సభ్యులు నాళ్ళ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీరామోజు యోగేష్ , తాళ్లూరి అప్పారావు, రావిలాల శశి కుమార్ మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ ఉద్యమ నాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బంగారు తెలంగాణ సాధకునిగా మీరు ఇచ్చిన ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డుల విషయంలో మీరిచ్చిన హామీని తక్షణమే అమలుచేసి మా కుటుంబాల్లో వెలుగులు నింపాలని వేడుకుంటున్నామన్నారు. . ఈ కార్యక్రమానికి యూనియన్ బాధ్యులు నాళ్ల శ్రీనివాసరావు, రామ్ గంగాధర్, ఎడవల్లి శ్రీధర్, మంద మధుబాబు, పార్శపు అరుణ్ కుమార్, మువ్వ రామకృష్ణ, మల్లికార్జున్ ,పబ్బతి జగదీష్, వేల్పుల మోహన్రావు, చల్ల గుండ్ల నరసింహారావు లతో పాటు పలువురు జర్నలిస్టు లు పాల్గొన్నారు.



**వైరాలో...**

**వైరా, జూలై 31(మనం న్యూస్)** : వైరా నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు పోస్ట్ కార్డుల ద్వారా జర్నలిస్టులు విన్నవించారు వైరా పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ డబ్బాలో కార్డులు వేసి జర్నలిస్టులు తమ ఆవేదనను గుర్తించాలని వేడుకొన్నారు ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఇస్తామని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు దాటిన హామీ నేటికీ అమలు కాలేదని అన్నారు జర్నలిస్టులకు హెల్త్ కార్డు సమస్య తీవ్రంగా ఉందని ఇచ్చిన కార్డులు పనిచేయటం లేదని తమ ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు జర్నలిస్టు సంఘం నాయకులు ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావ్ దాసరి శ్రీనివాసరావు గద్వాల్ రవీందర్ కొత్త వెంకటేశ్వరరావు ఏడు నూతల బుచ్చి రామారావు సూతకాని శ్రీకాంత్ ఆది శ్రీకాంత్ నవీన్ వినోద్ మనోహర్ శేషగిరి షేక్ అతావుల్లా కృష్ణ సత్తెనపల్లి నరసింహారావు రేచర్ల నాగరాజు శ్రీను మహేష్ సుభాని పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



**కారేపల్లిలో...**

**కారేపల్లి, జూలై 31 (మనం న్యూస్)**; జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు) జిల్లా నాయకులు తాతా శ్రీనివాసరావు అన్నారు. టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా,సోమవారం కారేపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు యూనియన్ తరపున జర్నలిస్టులు పోస్ట్ కార్డులు రాసి, బాక్సులో వేసి, పోస్ట్ కార్డు ఉద్యమ పిలుపును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తాతా శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టి యు డబ్ల్యు జే (ఐజేయు) యూనియన్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, చిన్ని ప్రవీణ్ కుమార్, కొత్తూరి శ్రీనివాస్, ముక్కా వెంకటేశ్వర్లు, గుడెల్లి శ్రీనివాస్, కేతిమల్ల సురేష్, భయ్యా నాగేశ్వర్, బానోత్ బాలు నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

## ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలి

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య డిమాండ్



**తల్లాడ, జూలై 31(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధహక్కులు, సౌకర్యాలు కల్పించాలనీ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం తల్లాడ పట్టణంలో గత 26 రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా దీక్ష శిబిరాన్ని సందర్శించిన అనంతరం కార్మికుల ఉద్దేశిస్తూ వారు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు గత 26 రోజుల నుంచివారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తా ఉంటే కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా వ్యవహరించటం అనేది దుర్మార్గమైన చర్యని వారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వలన తప్పనిసరి పరిస్థితులలో జులై 6 నుండి గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు పోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సమ్మెకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు తెలిపారు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతుని తెలియజేసి సహకరించాలని కోరారు. పిఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19000 రూపాయలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు మిగతా సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ట్రెజరరీ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పాత కేటగిరిలన్నిటిని యధావిధిగా కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు పెంచాలి, వయస్సు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షలు ఇవ్వాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అవార్డులు వచ్చినవి అంటే అవి కేవలం గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ మాత్రమేనని వారన్నారు ప్రభుత్వాలు మాత్రం గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతుందని ఇలాంటి అనైతిక చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్రంలో ఆందోళనలో చేయొద్దంటూ పాలకవర్గ ప్రతినిధులు చెప్పటం సోషనీయంగా ఉందన్నారు కోరి తెచ్చుకున్న తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కార్మికులు కర్షకులు అనేక రకాలైన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు కేసీఆర్ ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించటం అనేది దుర్మార్గమైన చర్యని ఈ చర్యలను విడనాడి తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులు యొక్క సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాటో కృష్ణ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా కార్యవర్గ సభ్యులు లాల్మియా మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు జిల్లా సహాయ కార్యదర్శి వై బాబు గ్రామపంచాయతీ కార్మికులు శ్రీహరి కృష్ణారెడ్డి కృష్ణ వెంకటేశ్వర్లు యాకూబ్ శంకర్ రామకృష్ణ అజ్గర్ సత్యం రవి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ పాస్ పుస్తకం ఇవ్వాలని వృద్ధ దంపతుల ఆందోళన

## సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్..





**తల్లాడ, జూలై 31(మనం న్యూస్):** తమకు ఉన్న ఎకరం భూమికి సంబంధించి రెవెన్యూ పాస్ పుస్తకం ఇవ్వాలని తల్లాడకు చెందిన వృద్ధ దంపతులు మొక్కా సీతారాములు, అప్పమ్మ దంపతులు వారి కూతురు ఆదిలక్ష్మితో కలిసి సోమవారం తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తల్లాడ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 70లో భూమి క్రయం పొంది ఇప్పటివరకు ఆ భూమినే సాగుచేస్తూ ఆధారపడి జీవిస్తున్నామని, తమకు ఇప్పటివరకు పాస్ పుస్తకం ఇవ్వకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తహసిల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఫ్లెక్సీతో భీస్మించుకొని కూర్చొని ఆవేదన వెలబుచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధ దంపతులు ఆమె కూతురు ఏళ్ల తరబడి తిరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు లంచాలు అడుగుతూ వారిని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఇప్పటివరకు వారి పేర్లుకు సంబంధించి పాస్ పుస్తకం లేకపోవడంతో ఆ వృద్ధ దంపతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే వారికి పాస్ పుస్తకం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ, వడ్డే రామారావు, కటికి కిరణ్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మీర్జా మైబు, ఏరువా గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాల విష ప్రచారానికి అభివృద్ధితో సమాధానం

## 159 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సత్తుపల్లి టౌన్, జులై 31 ( మనం న్యూస్ ) :** పలు కారణాలు చేత కార్పోరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని వైద్యునికి అయిన ఖర్చుల తాలుకా బిల్లులను సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా 159 మందికి మంజూరయ్యాయి. వారి 87,24, 500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. హాస్పటల్లో వైద్యానికైనా ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ గా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి ఆపద సమయంలో ఆదుకుంటుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కొంతమంది ప్రతిపక్ష నేతలు విష ప్రచారాన్ని చేస్తున్నారని వాటికి భయపడబోయేది లేదని విష ప్రచారాన్ని, చేసిన అభివృద్ధి చూపడంతో తిప్పి కొడతామని ఎమ్మెల్యే సండ్ర వెంకట అన్నారు. అడుగడుగున అభివృద్ధి చేశామని, నియోజకవర్గంలో గత నాలుగేళ్ల కాలంలో 4906 మంది లబ్ధిదారులకు 24 కోట్ల 76 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ గా హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న వారికి అందించామన్నారు.

# సిఐను కలిసి బిఆర్ఎస్ నాయకులు




**సత్తుపల్లి టౌన్, జులై 31 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి పోలీస్ స్టేషన్ నూతన సి ఐ గా జిల్లెళ్ళమూడి మోహన్ బాబు బాధ్యతలు స్వీకరించారు. సీఐ మోహన్ బాబుని మర్యాదగా పూర్వకముగా కలిసిన వారిలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వార్డు కౌన్సిలర్ అద్దంకి అనిల్ , వల్లభనేని పవన్,పర్వతనేని వేణు, కోట రాజ్ కుమార్ ఉన్నారు.



# విలేకరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కల్లూరు టౌన్ జూలై 31(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాలుగో పిల్ల రే మీడియా అట్టి మీడియాను ఇబ్బంది పెట్టటం సరైనది కాదని తెలంగాణ రాష్ట్ర టీ యుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర పిలుపుమేరకు నేడు పోస్టల్ కార్డు, విలేకర్ల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు ధర్నాసి బాలరాజు అన్నారు సోమవారం కల్లూరు పట్టణంలో పోస్టల్ ఆఫీసు వద్ద విలేఖర్లందరూ మంత్రి కేసీఆర్ కి పోస్టల్ కార్డును పంపించడం జరిగిందని ఇటు ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండే వారి విలేకరులని అట్టి వార్తల సేకరణలో ప్రతినిత్యం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం వార్తలు స్వీకరించి సమస్యలను బయటకు తీసుకొచ్చి నిరంతర ప్రక్రియ దారుడు ఒక మండల రిపోర్టర్ అని అట్టి విలేకరులకు సమస్యలు ఎదురైనప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవాలని దీనిలో ప్రధానంగా విలేకరులకు ఇళ్ల స్థలాలు, అన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో హెల్త్ కార్డులు అమలు అయ్యే విధంగా రైల్వే పాస్ ఇవ్వాలని అన్నారు సత్తుపల్లి డివిజన్ కేంద్రంలోనూ ఆరు మండలాల్లో భారీ స్థాయిలో పోస్టల్ కార్డు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఉబ్బన బాబురావు ప్రధాన కార్యదర్శి కోట పుల్లయ్య గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు కోశాధికారి వేము మోహన్ బాబు ప్రచార కార్యదర్శులు జానపాటి రోజు వేణు ఖమ్మం పాటి అప్పారావు, జరపల సురేష్ ,బొల్లం శంకర్ ,ఆదూరి ప్రభాకర్ సంగె పు రామకృష్ణ, శివుడు తదితరులు పాల్గొన్నారు.

# కాన్వెంట్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య



**మణుగూరు, జూలై 31 (మనం న్యూస్) :** సింగరేణి కాంట్రాక్టు కాన్వయన్స్ డ్రైవర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుబి.అయోధ్య డిమాండ్ చేశారు.సోమవారం నాడు మణుగూరు ఓసి –2 సీటులో సింగరేణి కాన్వయన్స్ డ్రైవర్స్ మీటింగ్ జరిపారు . ఈ సమావేశంలో బి. అయోధ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాన్వయన్స్ డ్రైవర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డ్రైవర్స్ కు రావలసినటువంటి జీతాలు పూర్తిస్థాయిలో చెల్లించడం లేదని, బోనస్ ఏరియాస్ సంబంధిత బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే వారిని ఉద్యోగాల నుంచి తొలగించడం చేస్తున్నారని ఇది సరైనదిపద్ధతి కాదని ఇలాంటి ఆలోచన యజమానులు విరమించుకోవాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనివారు అన్నారు. కార్మికులు డ్రైవర్స్ చేస్తున్నటువంటి శ్రమకు(పనికి) వేతనం, వాళ్ళ బెనిఫిట్స్, ఏరియాస్ వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు,నాయకులు కనితి సత్యనారాయణ, యోహన్, సురేందర్, మేకల ఈశ్వర్ , కన్వైన్ డ్రైవర్ అధ్యక్షులు అన్వర్ ఖాన్, బచ్చల సత్తి, వి రాము తదితరులు పాల్గొన్నారు.

# మురహరి మస్తాన్ రావు 25వ వర్ధంతి



**దమ్మపేట, జూలై 31(మనం న్యూస్):** దమ్మపేట మండలం మోద్దుల గూడెం గ్రామంలో సిపిఎం నాయకులు అమరజీవి కామ్రేడ్ మురహరి మస్తాన్ రావు 25 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే ముష్టిబండ గ్రామంలో సిపిఎం నాయకులు అమరజీవి కొలిగిపోగు పిచ్చయ్య 25వ వర్ధంతిని, ముష్టిబండ గ్రామంలోనే సిపిఎం నాయకులు అమరజీవి కామ్రేడ్ తంగెళ్ళమూడి సత్యనారాయణ పదో వర్ధంతిని నిర్వహించారు. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మూడు వర్ధంతి సభల్లో ముఖ్య అతిథిగా సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ నెంబర్ కొక్కెరపాటి పుల్లయ్య హాజరై మాట్లాడారు. అమరజీవుల చిత్రపటాలకు పూల మాలలు జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరుల లక్ష్యసాధన కోసం మనమందరం ఎర్రజెండా అని ఇంకా ఎరుపు ఎక్కించి ప్రజల కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొలిగిపోగు శ్రీనివాసరావు కొలిగిపోగు జగపతిరావు కొలిగిపోగు పెద్దోడు వెంకటేశ్వరరావు కొలిగిపోగు లక్ష్మీనారాయణ లచ్చన్న ధర్మ. బసవ శ్రీనివాసరావు తంగెళ్ళమూడి రమేష్ జగన్నాథపు శ్రీనివాసరావు. చీకటి లక్ష్మీనారాయణ తంగెళ్ళమూడి నాగుకాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్ రావు. బిజెపి నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు. బి ఆర్ ఎస్ నాయకులు కూకలకుంట రవిచెనుబోయిన బ్రహ్మయ్య. కూచిపూడి రవి. ఎస్.కె నభితదితరులు పాల్గొన్నారు

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ



**ఇల్లందు జులై 31 (మనం న్యూస్) :** ఇల్లందు ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం భోజనాన్ని పర్యవేక్షించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్ పాల్గొని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేవని, వర్షం పడితే అన్నం తినడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని దానికోసం డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, అలాగే తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచాలని, స్కూల్లో అటెండర్ లేదని స్కావెంజర్స్ ని మున్సిపాలిటీ పరిధి నుండి ఏర్పాటు చేయడం. లేదని, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం కనీస మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేయలేని దుర్భరమైన పరిస్థితిలో ఉందని వెంటనే ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను కల్పించాలని దానికోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినయ్, రాజ్ కుమార్, సాయి, భారత్ తదితరులు పాల్గొన్నారు.....

# మడత వెంకట్ గౌడ్ తోనే మా ప్రయాణం

## స్పష్టం చేసిన అర్ అండ్అర్ కాలనీవాసులు





**ఇల్లందు, జూలై 31 (మనం న్యూస్):** ఇల్లందు ఆర్ అండ్ ఆర్ కాలనీలో మడత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరయ్యారు. గత ఎన్నికల్లో మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ గా గెలిచిన కౌన్సిలర్లు మాట్లాడుతూ మడత తోటే తమ ప్రయాణం కొనసాగుతుందని ఆయన ఏ పార్టీలో ఉంటే మేము ఆ పార్టీలో ఉంటామని ఆయన నిర్ణయమే మా నిర్ణయం అని వారు వివరించారు. అనంతరం మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఈ వార్డులలో గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు నా మద్దతుతోనే గెలిచారనీ నాకు మద్దతుగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా నా మద్దతు దారులే గెలుస్తారనీ ఆశాభావం వ్యక్తం చేశారు. గెలిచినవారు వార్డుల అభివృద్ధికి పనిచేశారే తప్ప వారి స్వార్థ ప్రయోజనాలకు పని చేయలేదన్నారు. ఆపదలో ఉన్నవారికి అండదండగా దండు సారయ్య నిలుస్తున్నారనీ, ఆయనను రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కచ్చితంగా ప్రజా మద్దతుతో మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపిస్తాను అని అర్ అండ్ అర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నా హయాములో 120 కోట్ల నిధులు తీసుకొచ్చానని ఆ నిధులతోనే గడిచిన అభివృద్ధి పనులు ఇంకా జరుగుతున్నాయన్నారు. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ఏనాడు పాకులాడాలేదని పట్టణంలోని 24 వార్డులలో నాకు ప్రజాబలం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు దండు సారయ్య, మేకల నాగేష్, బొల్లి రాజు,వెంకటేష్,బన్ని,శేఖర్, ఉప్పరిసమ్మయ్య,మేకలలక్ష్మి,షాహిన్,ముంతాజ్,రాంబాయి మడత అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

# ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ జండా ఎగరవేయాలని కంకణం కట్టుకొని పర్యటిస్తున్న బానోత్ విజయలక్ష్మి





**ఇల్లందు, జూలై 31 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి కాంగ్రెస్ సత్తాను ప్రజల్లో చాటాలని ఇతర పార్టీలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి నియోజకవర్గ పరిధిలో తన వంతు కృషిగా తనదైన ప్రత్యేక శైలిలో పర్యటిస్తున్నారు. సోమవారం గార్ల మండలం1. మర్రి గూడెం2.పూసల తండాగ్రామాలలో కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి. విస్తృతంగా పర్యటించారు.గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తాను వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడద్దని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు. విజయలక్ష్మి ఆమెతో పాటు భర్త బానోత్ కిషన్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ డి సి సి సెక్రటరీ, బి.అర్జిన నాయక్ ఎంపీపీ బి. జగన్,బి. రవి, పి. రమేష్, జె. బిచ్చు, యుగంధర్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్ కుక్కలు

## పట్టణ , గ్రామీణ పురవీధుల్లో కుక్కల బెడద







**ఇల్లందు, జూలై 31 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలోని స్థానిక రెండో వార్డులో విచ్చలవిడి గా సంచరిస్తున్న వీధి కుక్కలను సోమవారం మున్సిపల్ సిబ్బంది కుక్కలు పట్టే టీం పట్టుకొని ట్రాక్టర్లలో తరలించారు. వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి , ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వార్డులో ఎక్కడ పడితే అక్కడ తిరుగుతున్న కుక్కలు ప్రజల మీదకి వస్తాయని గమనించిన మున్సిపల్ కమిషనర్ కు పట్టణ ప్రాంతవాసులు దరఖాస్తు పెట్టుకోవడంతో కుక్కలు పట్టే సంబంధిత సిబ్బందిని 2వ వార్డుల్లో ఉన్న కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు ప్రత్యేక వాహనంలో కుక్కలను వేరే వేరే ప్రాంతాలకు తరలించి వదిలిపెట్టారు. కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు సృష్టించకుండా ఉండాలని కుక్కలను తరలించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు కాలనీలలో కుక్కల బెడద ఉన్నట్లయితే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని..... కోరారు.

# వరద బాధితులకు మెట్ట ప్రదేశంలో పక్కా ఇల్లు కట్టించాలి

## భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్



**బూర్గంపహాడ్, జూలై 31 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం లో గోదావరి వరదల వల్ల ముంపుకు గురై ఉండటానికి ఇల్లులు లేక ఇబ్బందులు పడుతున్న బూర్గంపహాడ్ మండలం లోని వందల కుటుంబాలను ద్రుష్టి లో పెట్టుకుని సుమారు 1000 కుటుంబాలకు ఇంటి స్థలాలు,పక్కా ఇల్లులు కట్టించాలని మండలం లోని సర్వే నెంబర్ 10 ప్రభుత్వ భూమిని సర్వే చేపించి ఇల్లు లేని 1000 మందికి పక్కా ఇల్లులు కట్టించి ఇవ్వాలని ఢిల్లీ లోని కేంద్రమంత్రి కార్యాలయం నుండి భద్రాద్రి జిల్లా కలెక్టర్ కు మరియు భద్రాచలం ఐటిడిఏ పివో వారికి లేఖలు పంపించడం జరిగింది అని సోమవారం భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ భద్రాచలం అసెంబ్లీ ఇంచార్జి గార్లపాటి సుధాకర్ తెలిపారు. గత సంవత్సరం వచ్చిన గోదావరి వరదల వల్ల సర్వం కోల్పోయిన కుటుంబాలకు పలు పార్టీల నాయకులు వచ్చి మీకు అదిచేస్తాం ఇదిచేస్తాం అనిచెప్పి చేతులు దులుపుకున్నారని సుధాకర్ తెలిపారు. ఇట్టి విషయాన్నీ భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ కు చరవాణిలో సమాచారం అందించడం తో స్పందించి ఢిల్లీ లోని కేంద్రమంత్రి ద్రుష్టి కి తీసుకవెల్లి 1000 కుటుంబాలకు పక్కా ఇల్లులు కట్టించి ఇవ్వాలని కేంద్రమంత్రి భద్రాద్రి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని సుధాకర్ తెలిపారు.05-06-2023 తేదీన కేంద్రమంత్రి ఇచ్చిన ఆర్డర్ కాపీ రిఫరెండం: ఎమ్ఒసిటి డోనరి/ జేన్/హైదరాబాద్ /2023/0851 తేదీ : 20-03-2023 ని భద్రాద్రి జిల్లా కలెక్టర్ ను కలిసి లేఖను భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ అందచేయడం జరిగింది అని తెలిపారు.మండలం లోని సర్వే నెంబర్ 10 ని రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు సర్వే చేసి ముంపుకు గురైన కుటుంబాలను గుర్తించి పక్కా ఇల్లులు కట్టించి ఇవ్వాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ ను భద్రాచలం ఐటిడిఏ పివో ను భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తరుపున కోరడమైనది అని సుధాకర్ తెలిపారు.వరద బాధితుల ఇబ్బందులను చరవాణిలో అందించడం తో వెంటనే స్పందించి ఆర్డర్ కాపీని తీసుకవచ్చిన భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ కు మండల ప్రజల తరుపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇస్రం శ్రీనివాసరావు భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ రాష్ట్ర కార్యదర్శి, కేవిఆర్ మూర్తి భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఇంటి స్థలాలు, ఇండ్లు నిర్మించాలి : సిపిం



**చర్ల , జూలై 31 (మనం న్యూస్ ) :** ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబాలను మెరక ప్రాంతాలకు తరలించి ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం పార్టీ చర్ల మండల కమిటీ డిమాండ్ చేసింది. చర్ల మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ముంపు గ్రామాల వరద బాధితులు రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తమ సమస్యను రెవెన్యూ అధికారులకు నివేదించి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు మాట్లాడుతూ చర్ల మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న కొత్తపల్లి ఇతర ప్రజలు వరదల సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వరద నీరు తమ గ్రామాలను ముంచెత్తినపుడు కట్టుబట్టలతో పునరావాస కేంద్రాలకు తరలి వెళుతున్నారని.తీరా వరదలు తగ్గాక ఇళ్ళకు వచ్చి చూస్తే సామాన్లు వరదల్లో కొట్టుకుపోతున్నాయన్నారు. మళ్ళీ కొత్తవి కొనవలసి రావడం వల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రతీ ఏడాది వరదలు వచ్చినప్పుడు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి చేతులు దులుపుకుంటున్నారని, గత సంవత్సరం వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల ఆర్థిక సహాయం కొంతమందికి మాత్రమే అందిందని అన్నారు.రెండు రోజుల క్రితం మండలంలోని జి.పి పల్లి గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ వరదలు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండడం తప్ప చేసేదేమీ లేదని అన్నారు. శాశ్వత పరిష్కారం చూపించాల్సిన వారే ఇలాంటి మాటలు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు.తక్షణమే చర్ల మండలంలోని ముంపు గ్రామాల్లో నివసిస్తున్న ప్రతీ ఒక్క కుటుంబానికి మెరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్ ను పరిష్కరించకపోతే దశలవారీగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమరం కాంతారావు, తాళ్లూరి కృష్ణ, మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఊడుగుల షారోనా, గిరిజన సంఘం నాయకురాలు వరదల వరలక్ష్మి, గ్రామస్తులు మల్లాపూర్ నరసింహారావు, మల్లెపువ్వు గణేష్,ఇసంపల్లె రమేష్, ఇసంపల్లి సతీష్, రాణి మరియు 50 కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఇందిరమ్మ రాజ్యం... : టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి





**అన్నపురెడ్డిపల్లి, జూలై 31 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనవా గాంధీ అధ్యక్షతన టిపిసీసీ మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఇందిరమ్మ బాట కార్యక్రమాన్ని ప్రారంభించి సోమవారం గడపగడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ సున్నం నాగమణి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, ఆడపిల్లలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ భృతి 4000 రూపాయలు, వృద్ధులకు వితంతువులకు 4000 పింఛన్, ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు,ఆరోగ్య శ్రీ పథకానికి ఐదు లక్షలు, తెలంగాణ ఉద్యమ అమరవీరులకు 25000 పెన్షన్, పోడు సాగుదారులకు హక్కు పత్రాలు, ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల జమలయ్య, కార్యకర్తలు ప్రసాద్, కోటేశ్వరరావు, వీరబోయిన వెంకటేశ్వరరావు, నరసింహ మల్లేష్, కృష్ణా,పెద్దిరాజు వసంతరావు,గోపాలు వీరభద్రం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గొంతు వాపు ,జబ్బ వాపు వ్యాధి నివారణకు టీకాలు



**కరకగూడెం, జూలై 31 (మనం న్యూస్):** వరద ప్రభావిత గ్రామాలైన కరకగూడెం మండల పరిధిలోని రఘునాధపాలెం బర్లగూడెం మోతే గ్రామాలలో పశువైద్యాధికారి బాలకృష్ణ చాహన్ ఆధ్వర్యంలో గొంతువాపు, జబ్బా వాపు ఉచిత వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, మూడు గ్రామాలలో పశువులకు టీకాలు వేయించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ తమ పశువులకు గొంతు వాపు జబ్బు జబ్బాపు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. ఈ ఈ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని రైతులు ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలలో పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువులు ఆరోగ్యం క్షీణించిన తక్షణమే తమను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సోంధునియా, పసుమిత్ర లక్ష్మణరావు, పినపాక పశువైద్య సిబ్బంది శేఖర్, శ్రీనివాసు, నిర్మల పాల్గొన్నారు.

# మరపాక కృష్ణ భౌతిక దేహానికి నివాళులు అర్పించిన జడ్పీటీసీ శ్రీలత



**బూర్గంపహాడ్, జూలై 31 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల గౌతమిపురం కాలనీలో మరపాక కృష్ణ మరణించిన విషయం తెలిసి వారి నివాసానికి జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం 3 వేల రూపాయలు అందజేసినారు. ఇద్దరు ఆడపిల్లలకి ఎ సహాయం కావాలన్నా అన్ని వేళలా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమం లో వారితో పాటుబిఆర్ఎస్ పార్టీ టౌన్ ఎస్.సి. సేల్ అధ్యక్షులు మందా ప్రసాద్, మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు సాదిక్ పాషా, సోషల్ మీడియా అధ్యక్షులు గంగపురి చంద్రశేకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బర్ల ప్రవీణ్ కుమార్, బబ్బు రాయుడు, కుమ్మరపల్లి నాగరాజు కేసుపాక బొందయ్య, మరియు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలు అభినందనీయం



**బూర్గంపహాడ్, జూలై 31 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండలం లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా పొంగి పొర్లుతున్న వరదల్లో విధులు నిర్వర్తించిన ప్రభుత్వ అత్యవసర సేవల సిబ్బందికి అభినందనలు. సహాయక చర్యల్లో నిమగ్నమై ప్రజలకు ఇబ్బంది కలగకుండా మీరు చేసిన సేవలు అమూల్యం అని బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ అన్నారు. సీఎం కేసీఆర్ గారి నిరంతర పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులు, విపత్తు నిర్వహణ, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్య సహా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలకు భరోసా కల్పించిన తీరు అభినందనీయం అని అన్నారు.

# విలేజ్ బస్సు ఆఫర్ తో ప్రజల్లోకి ఆర్టీసీ



**ఆళ్లపల్లి, జూలై 31 (మనం న్యూస్):** ఆర్టీసీని ప్రజల్లోకి మరింత చేరువ చేయాలనే సంకల్పనతో టీఎస్ఆర్టీసీ చైర్మన్ శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్, టిఎస్ఆర్టిసి ఎండి వి సి సజ్జనర్ వినూత్నంగా ఆలోచన చేసి విలేజ్ బస్ ఆఫర్ వ్యవస్థకు రూపకల్పన చేశారు. దీనిలో భాగంగా కొత్తగూడెం డిపో నుండి ఆళ్లపల్లి మండలం మొత్తానికి గాను విలేజ్ బస్ ఆఫీసర్ గా ఖీఛీ. నజీర్ డ్రైవర్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ ఎస్ ఆర్టీసీ నందు గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుంది అని మరియు వివాహాలు మరియు శుభకార్యాలకు బస్సులు కావల్సిన వారు మరియు వికలాంగులకు పాసులు గురించి మరియు పల్లె వెలుగు బస్సు లో కొత్తగా తీసుకొచ్చిన ఖీ9 టికిట్స్ మరియు ఖీ30 టికెట్స్ యొక్క ఉపయోగలు గురించి తెలియపరిచినారూ. ఆళ్లపల్లి మండల ప్రజలు అందరు ఈ అవకాశన్ని వినియోగిచుకోవలసిందిగా కోరారు. మొబైల్ నెంబర్ 7382858270 ,9652093080 సంప్రదించాలని కోరారు.